ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినుల ఇళ్ల వద్ద గుమిగూడిన జనం

'అనంత'లో శింగనమల సెగ

అనంతపురం నగరంలో సమావేశమైన శింగనమల నియోజకవర్గ వైసిపి అసమ్మతి నాయకులు

వైసిపి అసమ్మతి నేతల సమావేశం
అభ్యర్థిపై నిరసనాగ్రహం
మార్చకుంటే ఓడిస్తామంటూ ప్రకటన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

శింగనమల వైసిపిలో అమ్మతి సెగలు రాజుకున్నాయి. ఇప్పుడు ప్రకటించిన అభ్యర్థి వీరాంజినేయులును మార్చాలంటూ వ్యతిరేక వర్గం అనంతపురం నగరంలో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల నుంచి నాయకులు పాల్గొనడం చర్చనీయాంశమవుతోంది. ఎన్నికల నేపథ్యంలో వైసిపి కొత్త సమన్వయకర్తలను నియమిస్తూ వస్తోంది. ఇందులో భాగంగా శింగనమల సిట్టింగు ఎమ్మెల్యేగానున్న జొన్నలగడ్డ పద్మావతిని కాదని కొత్త సమన్వయకర్తను నియమించారు. అయితే ఈ సమన్వయకర్త ఏనాడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వాపోతున్నారు. ఆయన సిట్టింగు ఎమ్మెల్యే పద్మావతికి సంబంధించిన కళాశాలలో ఒక ఉద్యోగి అని చెబుతున్నారు. సీటు మార్పు చేసే క్రమంలో కొత్త అభ్యర్థిని సూచించాలని అధిష్టానం సూచన మేరకు పద్మావతి, ఆమె భర్త ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి తమ కళాశాలలో పనిచేసే ఉద్యోగిని సమన్వయకర్తగా నియమించారని ఆరోపిస్తున్నారు. ఆయనను మార్చకపోతే పార్టీకి ఓటమి తప్పదని బాహాటంగానే చెబుతున్నారు. ఈ వ్యతిరేక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యామనిబాల, ఎస్సీ సెల్ నాయకులు చామలూరు రాజగోపాల్, మిద్దె కుళ్లాయప్పలతోపాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డిపై అనేక ఆరోపణలు చేశారు. అధికారంలో ఉండగా ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ ఓటమి చెందిందని వ్యతిరేక సమావేశంలో అన్నారు. ఆయనపై వ్యతిరేకత ఉండటంతోనే అధిష్టానం సీటు మార్చాలని చూసిందన్నారు. పార్టీ కోసం అనేక ఏళ్లుగా పనిచేసిన వారిని కాదని కొత్త వారికివ్వడం సరైంది కాదని అన్నారు. తప్పకుండా మార్చాలని పట్టుబట్టారు. మార్చకపోతే పార్టీ ఓటమి తప్పదని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా ఇక్కడ విజయం సాధించే పార్టీనే రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తుందంటున్నారు. అందుకే మంచి అభ్యర్థిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థిని ప్రకటించినప్పటి నుంచి నెలకొన్న అసమ్మతి శుక్రవారం నాడు ఒక్కసారిగా బహిర్గతం కావడం ఆపార్టీలోనే కాకుండా జిల్లాలోనే చర్చనీయాంశమవుతోంది. ఇది వరకే అభ్యర్థిత్వం సరిగాలేదని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి కూడా ఇటీవల జిల్లాకు వచ్చిన సందర్భంలో ఒక ఎమ్మెల్యే తీసుకెళ్లినట్టు సమాచారం. ఇప్పుడు అసమ్మతి బాహాటంగా రావడంతో ఏమి జరుగుతుందోనన్న అసక్తి వైసిపిలో నెలకొంది. కొత్త సమన్వయకర్త వీరాంజినేయులు, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, సలహాదారు సాంబశివారెడ్డి మాత్రం ఇవేవీ పట్టించుకుంటున్న దాఖలాల్లేవు. ఒకవైపు అసమ్మతి రాగం వినపడుతున్నా మరోవైపు వారు మాత్రం బుక్కరాయసముద్రం మండలంలో పర్యటన జరిపారు. కొత్త అభ్యర్థిని గెలిపించాలని, అందుకు నాయకులు కలసిరావాలని వారు తమ పర్యటనలో పిలుపునిచ్చారు. అసమ్మతి నేతలను బుజ్జగించే చర్యలేవి ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డి చేపడుతున్న దాఖలాలు కనిపించడం లేదు. అసమ్మతిని పార్టీ అధిష్టానం ఏ మేరకు చల్లారుస్తుందన్నది చూడాల్సుంది.

ఏ కష్టమొచ్చిందో..!

ఆత్మహత్య చేసుకున్న అక్కా చెల్లెళ్లు రూపా, జ్యోతి

- అక్కాచెల్లెళ్ల అనుమానాస్పద మృతి
- మృతులిద్దరూ డిగ్రీ విద్యార్థులు
- యాటకల్లులో విషాద ఘటన

వారిద్దరూ అక్కా చెల్లెళ్లు. డిగ్రీ చదువుతున్నారు. చదువులో ఎంతో తెలివగా ఉండేవారు. ఇంటి వద్ద కూడా చలాకీగా ఉండేవారు. చుట్టుపక్కల వారితో కలివిడిగా తిరుగుతుండేవారు. ఇలాంటి వారిద్దరూ ఒకే రోజు ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పరిస్థితి తెలుస్తోంది. చదువు పరంగా.. కుటుంబ పరంగా ఎలాంటి సమస్య లేకున్నా ఎందుకు వారు మరణించారన్న విషయం అంతపట్టడం లేదు. ఆ యువతులకు ఏకష్టం వచ్చి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారన్న విషాధాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం శెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో చోటు చేసుకున్న ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

ప్రజాశక్తి కళ్యాణదుర్గం

చాకలి సరస్వతి, నారాయణస్వామి భార్యాభర్తలు. వీరికి కుమారుడు మనోజ్, కుమార్తెలు రూప(20.) జ్యోతి(18) ఉన్నారు. నారాయణస్వామి గతంలో బెలుగుప్ప మండలం నరసాపురం గ్రామంలో నివసించేవాడు. మొదటి భార్య 20 ఏళ్ల క్రితం మతి చెందింది. అనంతరం సరస్వతిని రెండో వివాహం చేసుకుని యాటకల్లు గ్రామంలో స్థిరపడ్డారు. కుమారుడు మనోజ్ మొదటి భార్య సంతానం కాగా, రూప, జ్యోష్ణలు రెండవ భార్య కుమార్తెలు. వీరిద్దరూ అనంతపురంలోని శ్రీసాయి ప్రయివేటు డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. బయట హాస్టళ్లో ఉంటూ కళాశాలలో చదువుకునేవారు. 15 రోజుల క్రితం వీరి వారి స్వగ్రామంలో జరిగే పెద్దమ్మ జాతర నిమిత్తం ఇద్దరూ వెళ్లారు. పెద్దమ్మ జాతర ముగియడంతో శనివారం నాడు కళాశాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కాగా గురువారం నాడు విద్యార్థినుల తండ్రి నారాయణస్వామి బంధువు మృతి చెందడంతో భార్యతో కలిసి కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లి గ్రామానికి వెళ్లారు. గురువారం రాత్రి అక్కడే ఉండి శుక్రవారం ఉదయం స్వగ్రామం బయల్దేరారు. ఇంటికి వస్తున్న విషయాన్ని చెప్పేందుకు నారాయణస్వామి కుమార్తెలకు ఫోన్ చేశాడు. వారు ఎంత సేపటికీ ఫోన్ తీయకపోవడంతో పక్కింటి వారికి ఫోన్ చేసి తమ కూతళ్లకు ఫోన్ ఇవ్వాలని చెప్పాడు. పక్కంటి వారు విద్యార్థినుల ఇంటి వద్దకు వెళ్లి చూడగా తలుపులు వేసి ఉండడాన్ని గమనించారు. బయట నుంచి పిలవగా ఎంతసేపటికీ తెవరకపోవడంతో అనుమానం వచ్చి తలుపులు తెరిచి చూశారు. ఇంట్లో ఇద్దరు విద్యార్థినులు వేర్వేరు గదుల్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. ఉదయం 11 గంటల వరకు సరదాగా మాట్లాడుకుంటూ ఇంట్లోనే ఉన్న పిల్లలు ఇద్దరూ ఇలా మృతి చెందడంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న రూరల్ సిఐ నాగరాజు, ఎస్ఐ రాంభూపాల్ రెడ్డి ఘటన స్థలానికి వెళ్లి స్థానికులతో వివరాలు సేకరించారు. విద్యార్థినులు చదువులో చాలా తెలివిగా ఉండేవారని, ఇంటి వద్ద కూడా చలాకీగా ఉండేవారని స్థానికులు తెలియజేశారు. చాకలి నారాయణస్వామి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులూ, ఇతర సమస్యలు లేనట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో వీరిద్దరూ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు..? దీని వెనక ఏ కారణాలు ఉన్న విషయాలు అంతుబట్టడం లేదు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. కాగా మృతి చెందిన వారిలో జ్యోతికి మూర్ఛవ్యాధి ఉన్నట్లు మృతిరాలి తల్లి సరస్వతి చెబుతోంది. ఈ అనారోగ్య సమస్య వల్లనే వీరు ఆత్మహత్య చేసుకున్నారా.. లేక మరో ఇతర కారణాలు ఉన్నాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు సిఐటియు ఆధ్వర్యంలో నగరంలోని డిప్యూటీ లేబర్ కమిషనర్‌ను విద్యుత్ స్ట్రగుల్ కమిటీ నాయకులు కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో జరుగుతున్న పరిమాణాలు తీవ్ర ఆందోళన, అభద్రతాభావాన్ని కలిగిస్తున్నాయన్నారు. ఒకేసంస్థలో రెండు సర్వీస్ రెగ్యులేషన్స్ తీసుకురావడం ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే అంశం అన్నారు. విద్యుత్ పంపిణీ కంపెనీల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు తగ్గించి చెల్లిస్తున్నారన్నారు. వెంటనే వారికి సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల 5న అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. 8న జిల్లా కేంద్రాల్లో సర్కిల్ ఆఫీసుల వద్ద ధర్నాచ 12వ తేదీ నుండి విజయవాడలో నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.నబిరసూల్, ప్రధాన కార్యదర్శి టి.మారుతీకుమార్, జిల్లా కార్యదర్శి సి.మధు, కె.చెన్నకేశవ, స్టోర్ హమాలీ యూనియన్ నాయకులు రఫీ, కృష్ణారెడ్డి, హాజీబాషా, తదితరులు పాల్గొన్నారు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
ఎమ్మెల్యే 'అనంత'కు సిఐటియు నాయకుల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరంలో ఎన్నోఏళ్లుగా కార్మికులతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేపట్టిన ఇంటింటికీ వైసిపి కార్యక్రమం శుక్రవారం నగరంలోని అంబేద్కర్ నగర్‌లో సాగింది. ఇందులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎటిఎం నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ నగర్‌లో ఎక్కువగా దళిత సామాజిక వర్గానికి చెందిన వారు, పారిశుధ్య కార్మికులు జీవిస్తున్నారన్నారు. అయితే ప్రభుత్వాలు మారుతున్నా వారి సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదనానరు. ఈ నగర్‌లో ఒక్క కార్మికుడికి కూడా సొంతిళ్లు, స్థలం లేదన్నారు. వెంటనే స్థానికులకు స్థలాలతోపాటు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కాగా రెగ్యులర్ పారిశుధ్య కార్మికులకు మూడేళ్లుగా సరేండర్ లీవ్ ఇవ్వలేదన్నారు. అలాగే 15, 20ఏళ్లుగా పని చేస్తున్న మేస్త్రీలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, నల్లప్ప, ఉపాధ్యక్షులు శశాంద్ర, మహిళా కన్వీనర్ లక్ష్మీనరసమ్మ, జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ఆదినారాయణ, కమిటీ సభ్యులు, ప్రభాకర్, శ్రీనివాస్, రవి, చిన్న నరసింహులు, మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు, కార్మికులు

వైసిపి అధికారంలో ఉంటేనే సంక్షేమ పథకాలు

వైసిపి అధికారంలో ఉంటేనే సంక్షేమ పథకాలు వస్తాయని ఎమ్మెల్యే అనంత తెలిపారు. అనంతరం అంబేద్కర్‌నగర్, మున్నానగర్‌లో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల అనంతపురం పార్లమెంటు సమన్వయకర్త శంకరనారాయణతో కలిసి శిలాఫలకాలను ఆవిష్కరించారు.

ఆరోగ్యంపై దృష్టి సారించండి : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

పోలీసు సిబ్బంది విధులతోపాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ సూచించారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించిన 'డీ మొబలైజేషన్' కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఇందులో భాగంగా స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎఆర్ ప్లటూన్ల నుంచి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి పరేడ్‌ను మునుపెన్నడూ చూడలేదన్నారు. మంచి ఆహారం వేళకు తీసుకోవాలని, యోగాసనాలు, ఎక్సర్‌సైజ్‌లు క్రమం తప్పకుండా చేయాలన్నారు. మనకు వచ్చే జీతాన్ని ఏమాత్రం వృథా చేయకుండా ప్రస్తుత అవసరాలకు వినియోగించడంతో పాటు ముున్ముందు భవిష్యత్తుకు దాచుకోవాలన్నారు. ఉద్యోగంతో పాటు కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, ఎ.హనుమంతు(ఏ.ఆర్), డీఎస్పీలు బి.శ్రీనివాసులు, సీఎం గంగయ్య, బి.వి.శివారెడ్డి, జి.మునిరాజ (ఏ.ఆర్), డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథచౌదరి, ట్రాఫిక్ సి.ఐ నారాయణరెడ్డి, ఆర్.ఐ లు హరికష్ణ, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, నాగరాజు, ఆర్ఎస్ఐలు బాలాజీ నాయక్, ప్రవీణ్ కుమార్,మగ్బుల్, రమేష్ నాయక్, ఏ.ఆర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

జెఎన్‌టియులో న్యాక్ బృందం పర్యటన

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక జెఎన్‌టియుని న్యాక్ మాక్ పీర్ కమిటీ శుక్రవారం సందర్శించింది. ఇందులో భాగంగా తమిళనాడు అన్నా యూనివర్సిటీ ప్రొఫెసర్ టి.త్యాగరాజన్, ఎం.జి.సేతురామన్ మెంబర్ సెక్రటరీ (డీన్, స్కూల్ ఆఫ్ సైన్స్ ది గాంధీ రామ్ రూరల్ ఇన్స్ స్ట్యూట్), ఎస్.ముత్తన్ మెంబర్ ఆధ్వర్యంలో స్థానిక కాన్ఫరెన్స్ హాలులో రెక్టార్ ఎం.విజయకుమార్ వర్సిటీ వివరాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా సిలబస్ రూపకల్పన, కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు, ఇంటర్న్‌షిప్, ఓపన్ ఎలెక్టివ్స్, మూక్స్ కోర్సులు, ప్రొఫిషనల్ ఎలక్టివ్స్, స్టూడెంట్ ప్యాకల్టీ నిష్పత్తి, ఉత్తీర్ణత శాతం, రీసెర్చ్, పరిశోధన పత్రాలు, పేటెంట్స్, అవార్డులు, రీసెర్చ్ గ్రాంట్స్, బోధనా పద్ధతులు, బోధనకు ఉపయోగించే సాధన, ప్లేస్‌మెంట్స్, హైయ్యర్ ఎడ్యుకేషన్, జాతీయ ర్యాంకింగ్, ఎంబీఏ, తదితర వివరాలను వివరించారు. అనంతరం న్యాక్ బృందం లైబ్రరీ, కంప్యూటర్ సైన్స్, కెమికల్, సివిల్, మెకానికల్, హ్యూమానిటీస్, ఈసీఈ, సైన్సు బ్లాక్ ఎక్సామినేషన్ బ్రాంచి, విభాగాలను సందర్శించి సూచనలు. సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జి.వి.సుబ్బారెడ్డి, వర్సిటీ డైరెక్టర్లు వి.సుమలత, ఇ.కేశవరెడ్డి, కిరణ్మయి, సి.శోభాబిందు, పద్మ సువర్ణ, ఎ.సురేష్‌బాబు, బి.ఈశ్వర్‌రెడ్డి, ఎన్.విశాలి, పి.సుజాత, వి.చిత్ర, ప్రిన్సిపల్ ఎస్.వి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి, కళాశాలల విభాగాలు అధిపతులు కె.ఎఫ్.భారతి, ఎం.రామశేఖరరెడ్డి, కె. కళ్యాణిరాధ, దిలీప్‌కుమార్, జి.మమత, అజిత, బోధన సిబ్బంది, కోఆర్డినేటర్లు, అడహక్ సిబ్బంది పాల్గొన్నారు.

పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జెఎన్‌టియు వివరాలను తెలుసుకుంటున్న న్యాక్ పీర్ కమిటీ సభ్యులు

గవర్నర్ జస్టిస్ నజీర్‌కు బొకే అందజేస్తున్న జెఎన్‌టియు విసి జివిఆర్ శ్రీనివాసరావు, ఎస్‌కెయు విసి కె.హుస్సేన్‌రెడ్డి

గవర్నర్‌ను కలిసిన జెఎన్‌టియు, ఎస్‌కెయు విసిలు

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్ శ్రీనివాసరావు, శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ విసి కె.హుస్సేన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో వేర్వేరుగా గవర్నర్ జస్టిస్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో రిజిస్ట్రార్ సి.శశిధర్ ఉన్నారు.

పోలీసుల అదుపులో సైబర్ నేరగాళ్లు

ప్రజాశక్తి-గుత్తి

సామాన్యుల బ్యాంకుల ఖాతాలే లక్ష్యంగా చేసుకుని నగదును దోచేస్తున్న సైబర్ నేరగాళ్లను ఎట్టకేలకూ గుత్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలవ్యాప్తంగా సామాన్యుల నగదును సైబర్ నేరగాళ్లు దోచుకోవడంపై గతేడాది డిసెంబర్ 3న "పేట్రేగుతున్న సైబర్ నేరగాళ్లు" అనే కథనం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైంది. దీంతో స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు, సైబర్ క్రైమ్ విభాగం అధికారులు, స్థానిక పోలీస్ అధికారులు సైబర్ నేరగాళ్ల కోసం దర్యాప్తు ముమ్మరం చేశారు. గుత్తి ఎస్ఐ బి.నబి రసూల్, నలుగురు కానిస్టేబుళ్ల బృందంగా ఏర్పడి నేపాల్ సరిహద్దులో నేరగాళ్ల కోసం ముమ్మరంగా గాలించిబీహార్ రాష్ట్రంలోని పూర్ణియా జిల్లా పసౌని గ్రామానికి చెందిన నూర్ ఇస్లాం, మసూద్‌అలీని గుర్తించి చాకచక్యంగా నిందితులను అదుపులోకి తీసుకుని గుత్తికి తీసుకొచ్చారు. అనంతరం వారిని అనంతపురం తరలించారు. రెండు మూడు రోజుల్లో పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని సమాచారం.

రాయదుర్గం-తుమకూరు రైలు మార్గానికి
రూ.250 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-రాయదుర్గం

2024-25 సంవత్సరానికి కేంద్ర రైల్వే బడ్జెట్‌లో రాయదుర్గం-తుమకూరు రైలు మార్గ నిర్మాణానికి రూ.250 కోట్ల నిధులు కేటాయించినట్లు నైరుతి రైల్వే ముఖ్య సమాచార అధికారి డాక్టర్ మంజునాథ్ కనమడి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం-తుమకూరు రైలుమార్గంలో రాయదుర్గం నుంచి కర్ణాటక రాష్ట్రంలోని దొడ్డహళ్లి వరకూ నిర్మాణ పనులు పూర్తికాగా, కదిరి దేవరపల్లి వరకు రైళ్ల రాకపోకలు జరుగుతున్నాయి. అక్కడినుండి దొడ్డేహళ్లి వరకు రైలుమార్గ నిర్మాణ పనులను ఇదివరకూ రైల్వే సేఫ్టీ కమిషనర్ గంటకు 110 కిలోమీటర్ల వేగంతో రైలు రాకపోకలను పరిశీలించి రైలు మార్గ నిర్మాణం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన పనులు సకాలంలో పూర్తయ్యేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

13 నుంచి సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు
చలో సేవాఘడ్ పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఎం.గౌతమి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తి మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలో ఉన్న సేవాఘడ్‌లో ఈనెల 13వ తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, సేవాఘడ్ ట్రస్టు ఉపాధ్యక్షుడు కేశవనాయక్, ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డు సభ్యుడు అశ్వర్థనాయక్, ట్రెజరర్ బాలానాయక్, తదితరులు పాల్గొన్నారు.

చలో సేవాఘడ్ పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి, ట్రస్టు నాయకులు

ఎంపిడిఒలు బాధ్యతల స్వీకరణ

నార్పల : మండల నూతన ఎంపిడిఒగా ఎసి.రాముడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా కర్నూలు జిల్లా సి.బెళగల్ మండల ఎంపిడిఒగా పని చేస్తున్న రాముడును ఇక్కడికి బదిలీ చేసి ఇక్కడ పని చేస్తున్న దివాకర్‌ను కడప జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఎంపిడిఒకు ఇఒఆర్‌డి శైలజారాణి, అడ్మినిస్ట్రేషన్ అధికారిణి ఉమాదేవి, సీనియర్ అసిస్టెంట్ నూర్‌మొహమ్మద్, జూనియర్ అసిస్టెంట్ నరేంద్ర, టైపిస్ట్ ఆనంద్, ఏపీవోలు ఎర్రమ్మ, రమేష్, రామారావు, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, ఉపాధి హామీ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు స్వాగతం పలికారు.

పెద్దపప్పూరు : మండల నూతన ఎంపిడిఒగా ఎం.కవిత శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా పత్తికొండలో పని చేస్తున్న ఎంపిడిఒ కవితను ఇక్కడి బదిలీ చేసి ఇక్కడ పని చేస్తున్న రామకృష్ణను వేరే చోటుకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒకు ఎంపిపి రామిరెడ్డి, మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు .

పుట్లూరు : మండల ఎంపిడిఒగా దస్తగిరి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న యోగానందరెడ్డిని కడప జిల్లాకు బదిలీ చేయగా కర్నూలు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న దస్తగిరిని ఇక్కడిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

గుమ్మఘట్ట : మండలానికి నూతన ఎంపిడిఒగా గౌరీదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా దేవనకొండలో పని చేస్తున్న గౌరీవేవిని గుమ్మఘట్టకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందిస్తామన్నారు.

బెలుగుప్ప : ఎన్నికల బదిలీల్లో భాగంగా మండల నూతన ఎంపిడిఒగా జీవి సుబ్బరాజు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఇఒఆర్‌డి మాధవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దామోదర్ శుభాకాంక్షలు తెలిపారు.

శింగనమల : నూతనంగా ఎంపిడిఒగా బి.వి రమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలులో పని చేస్తున్న ఈయన ఎన్నికల బదిలీల్లో భాగంగా వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

పెద్దవడుగూరు : మండల నూతన ఎంపిడిఒగా గోపీకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నంద్యాల జిల్లా పాములపాడులో పనిచేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడకు రాగా ఇక్కడ పనిచేస్తున్న కుల్లాయిస్వామిని కడప జిల్లాకు బదిలీ చేశారు.

ఆత్మకూరు : మండల నూతన ఎంపిడిఒగా దశరథరామయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తున్న రఘునాథ్‌రెడ్డి డి.హీరేహాల్ బదిలీగా కాగా కర్నూలు జిల్లా నందవరం మండలంలో పని చేస్తున్న రఘురామయ్యను ఇక్కడికి నియమించారు. ఈ సందర్భంగా ఎంపిపి హేమలత, ఇఒఆర్‌డి దామోదర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జయరామ్‌నాయక్ తదితరులు స్వాగతం పలికారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి : ఆర్‌టిఒ

నార్పల : వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలని తాడిపత్రి ఆర్‌టిఒ రాజశేఖర్ సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు మైనార్టీ తీరకముందే వాహనాలు ఇవ్వరాదన్నారు. అలాగే వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని, లైసెన్సులు పొందాలని, సెల్‌ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ పోలీసులు నాగభూషణం, రాము, రమణ, నేతాజీ పాఠశాల యాజమాన్యం నరేష్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌టిఒ రాజశేఖర్

CHANGE OF NAME
I, NALLABOTHULA SHALEM RAJU S/O NO - 2624416A L/NK NALLABOTHULA SALMON residing at D.NO.1-155, NEELUR VILLAGE, PAMIDI MANDAL, GAJARAM PALLI-POST, ANANTAPUR DIST, A.P. - 515775, INDIA have changed my minor son name from NALLABOTHULA SHALEM RAJU to **NALLABOTHULA SHAMIR** for all future purposes vide affidavit dated 25/01/2024 before Notary Public, Delhi.

ఉద్యోగ విరమణ అధికారుల సేవలు ప్రశంసనీయం

ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

బదిలీపై వెళ్తున్న, పదవీ విరమణ చేసిన అధికారుల సేవలు ప్రశంసనీయమని ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ అన్నారు. జిల్లా నుంచి ఏఆర్ అదనపు ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు, నలుగురు ఆర్‌ఎస్‌ఐలు బదిలీ చేయడంతోపాటు పదవీ విరమణ చేసిన డిపిఒ సూపరింటెండెంట్, గుంతకల్లు వన్‌టౌన్ ఎఎస్‌ఐని శుక్రవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఏ.హనుమంతు, గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, అనంతపురం డీఎస్పీ జి.ప్రసాద్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఐలు బాగా పని చేశారన్నారు. ముఖ్యంగా జిల్లాకేంద్రంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం, జిల్లాకు వచ్చిన ప్రముఖుల పర్యటన బందోబస్తు, ఇలా కీలక సమయాల్లో విజయవంతంగా విధులు చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు (ఏ.ఆర్), డీఎస్పీలు యు.నరసింగప్ప, జి.ప్రసాద్‌రెడ్డి, బి.శ్రీనివాసులు, సీఎం గంగయ్య, బి.వి.శివారెడ్డి, జి.మునిరాజ (ఏ.ఆర్), ఎస్‌బి సి.ఐలు జాకీర్‌హుస్సేన్, ఇందిర, పిసిఆర్ సి.ఐ దేవానంద్, ఆర్.ఐలు హరికృష్ణ, డిపిఒ ఎ.ఒ శంకర్, రాముడు, ఎస్పీ సీసీ ఆంజనేయప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్‌పాల్, శివప్రసాద్, ఆర్‌ఎస్‌ఐలు బాలాజీనాయక్, ప్రవీణ్‌కుమార్, మగ్బూల్, రమేష్‌నాయక్, ముస్తఫా, ఏ.ఆర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

సిఎం జగన్‌తోనే గ్రామ స్వరాజ్యం : ఎమ్మెల్యే వైవిఆర్

ప్రజాశక్తి-గుత్తి

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిఎం జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పి.ఎర్రగుడి, పెద్దొడ్డి, తురకపల్లి గ్రామాల్లో నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే సిఎం జగన్ సచివాలయ, వాలంటరీ వ్యవస్థలను తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.విశాలాక్షి, పిఆర్ డిఇఇ డిఎల్.మురళీధర్, ఎఇ మల్లేష్‌నాయక్, ఎడిఎ ఎం.వెంకటరాముడు, ఎఒ ముస్తాక్‌అహ్మద్, సర్పంచులు ఎ.వెంకటేష్, ఎన్.సుమలత, ఎన్.సుందరమ్మ, పాపన్న, ఎంపిటిసిలు చిన్న వీరన్నగౌడ్, సుమలత, నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, జి.గోవర్ధన్‌రెడ్డి, డి.హుస్సేన్ పీరా, బేడల వెంకటరాముడు, మహాలింగ, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, వై.సుభాష్‌రెడ్డి, ఎం.రంగస్వామి, ఎన్.రాజశేఖర్, శంకర్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, ఎ.సూర్యనారాయణరెడ్డి, లక్ష్మీరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, హనుమంతురెడ్డి, రంగస్వామిరెడ్డి, రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : జనసేన

ప్రజాశక్తి-అనంతపురం

క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయడంతోపాటు గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని రామ్‌నగర్ కార్యాలయంలో 11 నుంచి 30వ డివిజన్ల నాయకులు, సాయంత్రం 31 నుంచి 50 డివిజన్ల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన నాయకులు, కార్యకర్తలు 2024 ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు. ముఖ్యంగా పవన్‌కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పొదిలి బాబురావు, సదానందం, గండి శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, నేత్ర శ్రీనివాసులు, షామీర్ బాషా, సురేష్, హుస్సేన్, దరాజ్‌బాషా, కుమ్మర మురళి, రాజేష్ కన్నా, అంజి, కేశవ్, వీరమహిళలు దాసరి సరిత, మంజుల, నాయకులు ఎస్ నజీర్, డాలర్ మధు, సల్మాన్, హిద్దు, విజయ రాయల్, నజీమ్, సాయి, రామ్మోహన్, వంశీ, షఫీ, ఆబ్బు, వంశీ, షేక్షా, రాఘవ, రమేష్, రాజావర్ధన్, శివ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్

ఎస్‌ఐలు బాధ్యతల స్వీకరణ

పుట్లూరు : మండల ఎస్‌ఐగా హేమాద్రి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తున్న దిలీప్‌కుమార్‌ను సత్యసాయి జిల్లాకు బదిలీ చేయగా చిత్తూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హేమాద్రిని పుట్లూరు ఎస్‌ఐగా నియమించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

డి.హీరేహాల్ : మండల నూతన ఎస్‌ఐగా గురుప్రసాద్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తున్న ఎస్‌ఐ రంగడును కియా మోటార్స్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, తొండే వెంకటేష్, ఎర్రిస్వామి, బోయ నాగమల్లి, ఎంపిటిసి గోవిందు, తదితరులు బదిలీ ఎస్‌తోపాటు బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐలను సన్మానించారు.

గుమ్మఘట్ట : మండల నూతన ఎస్‌ఐగా ఎం.వెంకటేశ్వర్లు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. తిరుపతిలో పని చేస్తున్న వెంకటేశ్వర్లును ఎన్నికల బదిలీల్లో భాగంగా గుమ్మఘట్టకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహిస్తానన్నారు.

కారుణ్య నియామకపత్రం అందజేత

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

ప్రమాదవశాత్తు మృతిచెందిన సంగప్ప కుమార్తె వరలక్ష్మికి స్పెషల్ కేసు కింద పరిగణించి మేయర్ మహమ్మద్ వసీం, కమిషనర్ మేఘా స్వరూప్ శుక్రవారం స్థానికనగర పాలకసంస్థలో ఉద్యోగ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాలకవర్గం హయాంలో కార్మికుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మృతిచెందిన కార్మికులు, ఉద్యోగుల కుటుంబీకులకు కారుణ్య నియామకాలు ఎప్పటికప్పుడు చేపడుతున్నామన్నారు. వీటితోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల స్థానంలో వారి పిల్లలు విధులు నిర్వహించే సౌలభ్యం కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయ్ భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి సంగం శ్రీనివాస్, ఇఇ సూర్యనారాయణ, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు, అధికారులు

ఆసుపత్రి వద్ద అన్నదానం

ప్రజాశక్తి-పామిడి

విశ్రాంత లెక్చరర్ గాజుల సూర్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు కర్ణాటక బ్యాంకు మేనేజర్ గాజుల లక్ష్మీనారాయణ శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారికి బుక్కెడ అన్నం పెట్టడం ఎంతో సంతోషకరమన్నారు. ముఖ్యంగా ఆసుపత్రుల వద్ద అన్నదానం చేయడం చాలా మంచిదన్నారు. రెండు రోజుల పాటు మధ్యాహ్న భోజనం అందజేయనున్నట్లు బ్యాంకు మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

ఇలా ఉంటే ఎలా తింటారు..

మధ్యాహ్న భోజన ఏజెన్సీపై ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి-ఉరవకొండ

నీళ్ల పప్పు..నాణ్యతలేని భోజనం.. ఇలా ఉంటే విద్యార్థులు ఎలా తింటారు..' అంటూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులపై ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం విడపనకల్ మండల పరిధిలోని మాలాపురం గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం రుచిగా, నాణ్యతగా భోజనం అందించడం లేదని, తాగునీరు లేకపోవడం, పప్పు చిన్న గంటి మాత్రమే వేయడం, మరుగుదొడ్లు సరిగా లేకపోవడం, ప్లేట్లు, చేతులు కడుక్కునేందుకు బయటకు వచ్చి చేతిపంపుతో కడుక్కోవాల్సిన పరిస్థితులను గమనించారు. ఆయా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్‌ఒ తులసీప్రియ, స్టాక్ మెయింటనర్ అలియాబేగంను మందలించారు. వెంటనే విద్యార్థులకు మెనూ ప్రకానం నాణ్యమైన భోజనం అందించాలని, ఇలాగే కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న, స్కూల్ కమిటీ ఛైర్మన్ గిరిబాబు, మాలాపురం రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిపి పుష్పావతి

అన్నదానం

అనంతపురం క్రైం : అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మహాదానమని గాహు మల్టీప్లస్ ఫౌండర్ నాగచంద్ర అన్నారు. గాహు మల్టీప్లస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గొటుకూరు వద్ద ఉన్న బెరెకా అనాథ, వికలాంగ, మానసిక వికలాంగ ఆశ్రమంలో అనాథలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవే పరమావధిగా ఫౌండేషన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నల్లప్ప, కార్యదర్శి చంద్రకళ, సహాయ కార్యదర్శి దేవదాసు, కోశాధికారి ప్రేమిక, సంస్థ సభ్యులు రాఘవేంద్రనాయక్, టి.హరికృష్ణ, రాకేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న 'గాహు మల్టీప్లస్' ఫౌండర్ నాగచంద్ర

గుత్తి తహశీల్దార్‌గా బి.భారతి

గుత్తి : నూతన తహశీల్దార్‌గా బి.భారతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో భాగంగా నంద్యాల జిల్లా పగిడ్యాల లో విధులు నిర్వహిస్తున్న ఆమె బదిలీపై గుత్తికి వచ్చి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉప తహశీల్దార్లు విహెచ్.లలిత, శ్రీలత, ఆర్‌ఐ సందీప్, వీఆర్వోలు, సిబ్బంది స్వాగతం పలికారు.

సిపిఎం విరాళాల సేకరణ

ఆత్మకూరు : మండల కేంద్రంలో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం విరివిగా విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య, మధ్యాహ్నం భోజన యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జయమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

గుమ్మఘట్ట : మండల పరిధిలో వీరాపురం గ్రామం వద్ద ఏఎస్‌ఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణకుమార్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడటంతో కర్ణాటక నుంచి డబ్బు, మద్యం తరలిస్తారన్న అనుమానంతో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నుంచి వచ్చిన స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

'అనంత' అదనపు కమిషనర్‌గా హరిబాబు

అనంతపురం కార్పొరేషన్ : నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్‌గా హరిబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు.

వైసిపికి తగిన బుద్ధి చెప్పాలి

పామిడి : ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసిపికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం శుక్రవారం మండల కేంద్రంలోని 12వ వార్డులో 'బాబు షూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి బొమ్మ మోహనకృష్ణ, బూత్ కన్వీనర్ బొమ్మ మురళి, చీమల రాము, షేక్షావలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కమిషనర్ జి.శ్రీనివాసులు అన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ల నుంచి తాగునీటి సరఫరా చేసే వాహనాలను మున్సిపల్ కమిషనర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా తాగునీటిని సరఫరా చేసే క్యాన్లను పరిశీలించారు. దీంతో అపరిశుభ్రంగా ఉండడంతో వాహనాలు, క్యాన్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మినరల్ వాటర్‌ను సరఫరా చేయాలన్నారు. వాటర్ ప్లాంట్‌లు, క్యాన్లు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ రంగయ్య, శానిటేషన్ కార్యదర్శిలు సురేష్, దుర్గాప్రసాద్, సిబ్బంది నరసింహ, శేఖర్, ఎస్.రాజా, తదితరులు పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

అనంతపురం : సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి ఖుష్బూకొఠారి సూచించారు. శుక్రవారం శింగనమల మండల కేంద్రంలోని బిసి బాలికల వసతి గృహంలో జిల్లాలోని బి.సి వసతిగృహ సంక్షేమాధికారులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్యూటర్లు, వసతి గృహ సంక్షేమ అధికారి వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకుని వంద శాతం ఫలితాలు సాధించాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి ఖుష్బూకొఠారి

'పట్టు'లో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఉరవకొండ : పట్టు పురుగుల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పట్టు శాఖ జిల్లా అధికారి ఆంజనేయులు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని షేక్షానిపల్లి గ్రామంలో పట్టుబడి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టు పురుగుల పెంపకంలో పాటించాల్సిన మెళకువలు, నూతన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, సెరికల్చర్ అధికారి ఓబులేసు, సర్పంచి లింగన్న, రైతు భరోసా సిబ్బంది చిక్కన్న, గోపాల్‌నాయక్, సురేష్‌నాయక్, ఉష, వన్నప్ప, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆటో బోల్తా.. 13 మందికి గాయాలు

గుత్తి : మండలంలోని బాట సుంకులమ్మ ఆలయ సమీపంలో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మందికి గాయాలయ్యాయి. నంద్యాల జిల్లా ప్యాపిలికి చెందిన 13 మంది వివిధ పనుల నిమిత్తం గుత్తికి ఆటోలో బయలుదేరారు. వేగంగా వస్తున్న ఆటోకు రహదారిలో ఓ వ్యక్తి అడ్డు రావడంతో అతన్ని తప్పించబోయి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రామాంజినమ్మ, సంజమ్మ, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, చిన్న ఓబులేసు, నారాయణమ్మ, కాసీం, ఆదెన్న, శకుంతల, నాగరాజు, జయమ్మ, సుబ్రమణ్యం, సూర్యుడు లు గాయపడ్డారు. వైద్యుల సూచన మేరకు లక్ష్మీదేవి, రామాంజనమ్మను మెరుగైన వైద్యం కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బ్యాంకు ఉద్యోగికి..

పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో 67వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బ్యాంకు ఉద్యోగి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక కెనరా బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్న పులీంద్ర విధుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో బ్యాంకుకు వస్తుండగా కారు ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.

బదిలీ ఎంపిడిఒకు సన్మానం

పామిడి : బదిలీపై వెళ్తున్న ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి భోగాతి మురళీమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి శోభా మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపిపి మహేష్, వైస్ ఎంపిపి నక్క ఓబులేష్, నాయకులు కుమార్, నారాయణరెడ్డి, ఆర్‌సి.వెంకటరామిరెడ్డి, రాజశేఖర్, వెంకటేష్‌నాయక్, నాగేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, డీసీ ముత్యాలరెడ్డి, దామోదర్‌రెడ్డి, నరసింహ, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేష్‌నాయక్, భయపరెడ్డి, రామకృష్ణారెడ్డి, బద్రీనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిని కలిసిన డీఎస్పీ

ఉరవకొండ : మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిని నూతనంగా బాధ్యతలు చేపట్టిన గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి శుక్రవారం కలిశారు. ఈమేరకు అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంతకల్లు డివిజన్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.

డంపింగ్ యార్డు ఏర్పాటుకు స్థల పరిశీలన

రాయదుర్గం : పట్టణంలో డంపింగ్ యార్డు ఏర్పాటుకు పురపాలక సంఘం అధ్యక్షురాలు పొరాలు శిల్ప, ఉపాధ్యక్షులు వలిబాషా, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, తదితరులు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. మల్లాపురం లేఅవుట్ ఎదురుగా శంభులింగ కొండ, జాతీయ రహదారి పక్కన మల్కాల్మూర్ రోడ్డు వద్ద స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఉమేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా 'మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్'

పామిడి : తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ 'మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆ పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గజరాంపల్లి గ్రామంలో ఉన్న వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా రేపటి నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

జెసి అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

తాడిపత్రి : నియోజకవర్గ ఇన్‌ఛార్జి జెసి అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డితో పాటు పలువురు శుక్రవారం టిడిపిలో చేరారు. ఇందులో భాగంగా స్థానిక గురుప్రసాద్‌రెడ్డి సేవాస్త్రు కార్యాలయంలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురుప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జెసి కుటుంబం కష్టకాలంలో కార్యలకర్తలకు అండగా నిలవడాన్ని గుర్తించి టిడిపిలో చేరినట్లు తెలిపారు.

నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక ప్రెసిడెంట్‌గా షేక్ అలీబాషా

శింగనమల : నియోజకవర్గ ముస్లిముల ఐక్యవేదిక ప్రెసిడెంట్‌గా షేక్ అలిబాషా ఎన్నికైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను ప్రెసిడెంట్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాకుండా ముస్లిములకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

నిరుపేద విద్యార్థినికి చేయూత

బ్రహ్మసముద్రం : ఓ నిరుపేద విద్యార్థినికి ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బద్దేనాయక్ చేయూతనిచ్చారు. మండల పరిధిలోని పోలేపల్లికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన శామ్యూల్ కుతూరు జ్ఞానజ్యోతి పద్మావతి యూనివర్సిటీలో 2022లో బిఇడి పూర్తి చేశారు. అయితే కళాశాల ఫీజు కట్టకపోవడంతో విద్యార్థినికి కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్ ఇవ్వలేదు. విషయం తెలుసుకున్న బద్దేనాయక్ రూ.15వేలను చెక్ రూపంలో చెల్లించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ సురేష్, కోశాధికారి అబ్దుల్ వాహబ్, ట్రస్టు సభ్యులు లోకేష్, సాయినాథ్, కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

శింగనమల : డీఎస్సీ పోస్టుల సంఖ్య పెంచి మెగా డీఎస్సీని విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాలుగేళ్ల నుంచి ఊరిస్తూ వచ్చిన ప్రభుత్వం కేవలం 6100 పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని చెప్పడం బాధాకరమన్నారు. దాదాపు 10 లక్షల మంది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నార్పల : మండలంలోని మడుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలకు శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు శివక్రిష్ణ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బొందలవాడ శివకృష్ణచౌదరి శుక్రవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు నాగరాణి, ఉపాధ్యాయులు లగినేని నాగరాజు, కృష్ణారెడ్డి, సీనియర్ పాత్రికేయులు ముల్లావలి, తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష' వరం

బెలుగుప్ప : సిఎం జగన్ తీసుకొచ్చిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఓ వరమని వైస్ ఎంపిపి కె.పుష్పావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తగుపర్తి గ్రామంలో ఎంపిపి పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి మాధవరెడ్డి, దామోదరయ్య, కె.గోపాల్, పంచాయతీ కార్యదర్శులు గొర్ల శంకర్, మమత, సచివాలయ, ఉపాధి సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

చౌడమ్మ జాతర

రాయదుర్గం : పట్టణంలోని నేసేపేటలో ఉన్న చౌడేశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం జాతర ఘనంగా జరిగింది. 33వ వార్షికోత్సవం, పంచ జ్యోతుల ఉత్సవం సందర్భంగా ప్రధాన వీధుల్లో పంచ జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్సవ మూర్తిని ప్రత్యేక వాహనంపై ఉంచి ఊరేగించారు. విప్ కాపు రామచంద్రారెడ్డి, సతీమణి కాపు భారతి, ఏపీఐఎసీ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షులు పొరాళు శిల్ప, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు, తదితరులు పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.